.ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్



మండలపరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన బాణోత్ వీరన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా శుక్రవారం బాధితుని కుటుంబసభ్యులు, మిత్రులు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి విషయం తెలియపరచగానే బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలను ఆర్థికసాయంగా అందజేశారు.దీంతో ఎంపీకి బాధితకుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూర్తా కృష్ణమూర్తి గ్రామఅధ్యక్షులు పాండవుల లింగయ్య, భద్రు,తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 21 జనవరి 2023

ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల



ఉండ్రుగొండ గ్రామపంచాయతీ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ పల్లేటి శైలజ నాగయ్య అన్నారు.శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు కంటి సమస్యలతో బాధపడకుండా ఉండాలనే ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





బీఎన్‌తిమ్మాపురం గ్రామ నిర్వాసితుల పాదయాత్ర

- పాదయాత్రకు ప్రజాసంఘాల మద్దతు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తమకు నష్టపరిహారం చెల్లించాలని బీఎన్‌తిమ్మాపురం గ్రామ నిర్వాసితులు 52 రోజులుగా బస్వాపురం రిజర్వార్ కట్టపై రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో, జిల్లా యంత్రాంగం సైతం నిర్లక్ష్యం చేయడంతో చంటి పిల్లతో సహా పండు ముసలి వరకు అందరూ శుక్రవారం ఉదయం ఆర్డీవో కార్యాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి కలెక్టరేట్ వరకు వెళ్లారు. కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, మాట్లాడారు. అంతకుముందు పాదయాత్ర ప్రారంభమైన అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వనం రాజు ఆధ్వర్యంలో పాదయాత్రకు మద్దతు తెలిపి, మాట్లాడారు. ఆశా వర్కర్ల సంఘం , సీఐటీయూ నాయకులు పాదయాత్రకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పాదయాత్రకు మద్దతు తెలిపారు. పాదయాత్ర మధ్యలో వినాయక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొనసాగిన పాదయాత్రకు కంచి వద్ద పలువురు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు. పాదయాత్రలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, గ్రామ సర్పంచ్ పిన్నం లతారాజు, ఎంపిటిసి ఉడు త శారద ఆంజనేయులు యాదవ్, భువనగిరి పీఏసీఎస్ సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గడ్డం వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నం పట్ల కృష్ణ, సందెల రాజేష్, మాజీ సర్పంచ్ రావుల అనురాధ నందు, మాజీ ఎంపిటిసి జిన్నా మల్లేశం, భూ నిర్వాసి కమిటీ నాయకులు వాల్లసు రాజు పాల్గొన్నారు

దేశ ప్రజా వ్యతిరేక పాలనను గద్దె దించాలి

- గవర్నర్ తమ గౌరవాన్ని కాపాడుకోవాలి
- రేవంత్‌రెడ్డి బట్ట కాల్చి మీద వేస్తుండు
- ఖమ్మం సభ సెక్యులర్ వాదం ఏకీకరణకు ఎంతో ఉపయోగం
- రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు
- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

దేశ ప్రజా వ్యతిరేక పాలనను గద్దె దించాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం బహిరంగసభ సెక్యులర్ వాదం ఏకీకరణకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, మతాల మధ్య చిచ్చును అరికట్టేందుకు ఐకమత్యాన్ని సభతో చాటారని పేర్కొన్నారు. అధికారంలోకి రావాలనే దురుద్దేశంతోనే బీజేపీ విమర్శలు చేస్తుందని విమర్శించారు. దేశంలో బీజేపీ తొమ్మిదేండ్ల పాలనలో పేద ప్రజల పై భారంతో పాటు ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ పరం చేసిందన్నారు. కేంద్రంలో బీజేపీ వ్యాపార దృక్పథంతో పనిచేస్తుందని, ఇది దేశ ప్రజానీకానికి మంచిది కాదని తెలిపారు. మంచిని అభినందించి, చెడుని వ్యతిరేకించాలని తెలిపారు. నిజాం ప్రభుత్వం తెలంగాణలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని వారికి ప్రభుత్వ లాంఛనాలతో ప్రభుత్వం సహకరిస్తే తప్పేముందన్నారు. బీజేపీ ఓట్ల కోసమే మత రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. గవర్నర్ తమ కుండే గౌరవాన్ని కాపాడుకోని అందరితో కలిసి మెలసి ఉండాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఏడూ బిల్లులు గవర్నర్‌కి పంపితే పక్కకు పెట్టారని తెలిపారు. రాష్ట్రాల హక్కులను చట్టసభల తీర్మానాలను గవర్నర్లు గౌరవించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై ప్రోటోకాల్ పాటించలేదంటూ ప్రభుత్వాన్ని తప్పుపడుతూనే.. తాను మాత్రం రాష్ట్ర శాసనసభ, మండలిలు ఆమోదించిన బిల్లులను నాలుగు నెలలుగా తన వద్ద పెండింగ్‌లో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.గవర్నర్ వైఖరి చూస్తే రాష్ట్ర ప్రభుత్వంతో కయ్యం పెట్టుకునే ఉద్దేశం ఎవరిదన్నది స్పష్టం అవుతుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం హయంలో విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు అక్కడి ప్రభుత్వాలతో ఘర్షణాత్మక వైఖరి అనుసరించడం పెరిగిపోయిందన్నారు. ఇటీవల జైపూర్‌లో జరిగిన స్పీకర్ల సదస్సులోనూ గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగంపై అసంతృప్తి వ్యక్తం అయిందని పేర్కొన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ సభ సక్సెస్ ద్వారా దేశ రాజకీయాల్లో కాంగ్రెసేతర, బీజేపీయేతర విపక్షాల ఐక్యతను, సెక్యులర్ శక్తుల ఏకీకరణను చాటి చెప్పడంలో సీఎం కేసీఆర్ విజయవంతమయ్యారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ చేయడం, కార్పొరేట్ అనుకూల, పేదల వ్యతిరేక విధానాలపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. లౌకికవాద భారతదేశంలో మతవిద్వేషాల రాజకీయాలను సాగిస్తున్న బీజేపీని గద్దెదించేందుకు బీఆర్ఎస్ ఖమ్మం సభ ద్వారా పోరాటం ప్రారంభించిందన్నారు. ప్రధాని మోడీ మైనార్టీలను కలుపుకొని పోవాలని, బీజేపీ శ్రేణులకు మార్గదర్శకం చేస్తుంటే, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు మాత్రం నిజాం రాజు అంత్యక్రియలపై రాజకీయ విమర్శలు చేయడం, మైనారిటీల పట్ల బీజేపీ ద్వంద విధానాలకు నిదర్శనమన్నారు. నిజాం పాలనలో మంచిని సమర్థించి చెడుని విమర్శించడంలో తప్పు లేదని, ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చు పెట్టడం బీజేపీకి సరైనది కాదన్నారు.సొంత రాష్ట్రంలో పార్టీ పాదయాత్ర పనుల కారణంగా ఖమ్మం సభకు కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి హాజరు కాలేదని, కాంగ్రెస్, బీజేపీలను రెండింటిని విమర్శించాల్సిన నేపథ్యంలో ఖమ్మం సభకు బీహార్ సీఎం నితీష్‌కు ఆహ్వానం లేనందున రాలేదన్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరిలో రాష్ట్ర అసెంబ్లీ రద్దు చేయబోతున్నారంటూ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, మార్చిలో బడ్జెట్ సమావేశాలు జరగాల్సి ఉండగా అసెంబ్లీ ఎందుకు రద్దవుతుందంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ వ్యాఖ్యలను ప్రజలెవరు నమ్మడం లేదన్నారు. రేవంత్ తెలంగాణ రాజకీయాల్లో ఒక జోకర్‌గా తయారడన్నారు. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రజా వ్యతిరేకత ఉందన్న మంత్రి ఎర్రబెల్లి వాఖ్యలు ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు దూరంగా ఉండే వారికి మాత్రమే వర్తిస్తుందన్నారు. ప్రజల్లో ఉండి పనిచేసే వారు మళ్లీ గెలుస్తారన్నారు. 2014లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధిక శాతం 2018లో తిరిగి గెలిచారన్న విషయం మరవరాదన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీదే భవిష్యత్తు అన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి
- అంగన్వాడి కేంద్రాలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలి
ఎమ్మెల్సీ నర్సిరెడ్డి
- తూతూ మంత్రంగా స్థాయి సంఘం సమావేశాలు





నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా సమగ్ర అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన 1వ స్థాయీ సంఘం(ఆర్థిక), 7వ స్థాయీ సంఘం(పనులు) 2వ స్థాయి (గ్రామీణ అభివృద్ధి) 4వ స్థాయి(విద్య, వైద్యం) కమిటీ సమావేశాలు తూతూ మంత్రంగా జరిగాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్లు, డ్రయినేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. 6వ స్థాయి సంఘం (సాంఘీక సంక్షేమం) కమిటీ సమావేశం మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూప రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించాలన్నారు. 3వ స్థాయి సంఘం (వ్యవసాయం) కమిటీ సమావేశం జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ అనుముల జెడ్పీటీసీ ఇరిగి పెద్దలు 5వ స్థాయి సంఘం (మహిళా సంక్షేమం) కమిటీ సమావేశం చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 8, 9, 10, ఇంటర్, చదువుతున్న విద్యార్థినిలకు సఖి కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన ద్వారా విద్యార్థినిలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను అనుక్షణం పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు గర్భిణీలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో కాంతమ్మ, గుండ్లపల్లి, పెద్దవూర, మర్రిగూడ, కనగల్, దామరచర్ల, గుర్రంపూడ్, మిర్యాలగూడ, నాంపల్లి, శాలిగౌరారం, కట్టంగూర్, నలగొండ, జడ్పీటీసీలు మాధవరం దేవేందర్‌రావు, అబ్బిడి కృష్ణారెడ్డి, పాశం సురేందర్ రెడ్డి, చెట్ల వెంకటేశం, అంగోత్ లలిత, తిప్పన విజయసింహారెడ్డి, ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, తరాల బలరాములు, ఎర్ర రనీల, వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



అమరుల ఆశయాలను సాధించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఇందుగుల గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తండ్రి స్వాతంత్ర్య సమర యోధులు ముదిరెడ్డి లింగారెడ్డి ప్రథమ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరెడ్డి లింగారెడ్డి స్వాతంత్రోద్యమంలో తమ వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణ రైతాంగ ఉద్యమంలో సైతం లింగారెడ్డి తన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. నేటి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, రైతాంగ, కార్మిక సమస్యలపై అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అప్పుడే లింగారెడ్డి ఆశయాలను నిజంగా సాధించిన వారిమవుతామన్నారు.

పెద్దగట్టు జాతర పనులను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ-చివ్వెంల

ఫిబ్రవరి నెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరగనున్న అతి ప్రతిష్టాత్మకమైన దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర ఏర్పాట్లను కలెక్టర్ పాటిల్ హేమంత్‌పాటిల్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ సంయుక్తంగా శుక్రవారం పరిశీలించారు.పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను తనిఖీ చేశారు.జాతరకు పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు తగినట్టుగా చేయాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.మంచినీటిని అందుబాటులో ఉంచాలి, పరిసరాలను ఎప్పటికీ అప్పుడు శానిటేషన్ చేయాలని ఆదేశించారు.దుకాణాల ఏర్పాటు, ఎగ్జిబిషన్ పార్క్ ఏర్పాటు కేటాయింపు స్థలాలు పక్కగా ఉండాలన్నారు.వీటి ఏర్పాటు వల్ల భక్తుల రాకపోకలకు ఇబ్బందికలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి అంశాన్ని ముందుచూపు, ప్రణాళికతో అమలుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ రంగారావు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ లు, పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులు, చివ్వెంల మండల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని నాల్గోవార్డులో నిర్వహిస్తున్న కంటివెలుగు కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వైద్యులకు సూచించారు.పరీక్ష నిర్వహించుకుంటున్న వారిని కేంద్రంలో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత,డాక్టర్ సుష్మ, ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో పంచాయతీ కార్మికుల సమస్యలు శుక్రవారం ఆయన తెలుసుకుని మాట్లాడారు.పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఎనిమిదిన్నరేండ్లవుతున్నా పర్మినెంట్ చేయకుండా మల్టీపర్పస్ పేరుతో వెట్టి చేయించుకుంటున్నారని విమర్శించారు.జీపీ కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించాలని,ఏడాదికి రెండు జతలు యూనిఫాం ఇవ్వాలని, మాస్కులు, చెప్పులు, బ్లౌజులు ఇవ్వాలని కోరారు.పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సైదులు, మౌలానా, మరియమ్మ, నర్సయ్య, భిక్షం, సైదులు, లక్ష్మీనర్సమ్మ, వెంకటరత్నం, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

వాసవి క్లబ్ లెజెండ్, వనిత నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణ కేంద్రంలో స్థానిక ఎంఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్లో శుక్రవారం చిట్యాల వాసవి క్లబ్ లెజెండ్, చిట్యాల వాసవి క్లబ్ వనిత ఎన్నికలు వాసవి క్లబ్ నల్లగొండ క్యాబినెట్ సెక్రటరీ వీరెల్లి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు పందిరి గీత రమేష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేరేటిపల్లి హనుమంతు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస విద్యాసాగర్ పాల్గొన్నారు. వాసవి క్లబ్ లెజెండ్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ప్రొద్దుటూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి ఉమాశంకర్, కోశాధికారి ఇమ్మడి వెంకటేశ్వర్లు, 56 మందిని సభ్యులను ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ వనిత కార్యవర్గం అధ్యక్షులుగా వనమా హైమా అరుంధతి, ప్రధాన కార్యదర్శిగా వనమా మౌనిక, కోశాధికారి పోలా సరిత, 46 మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

జర్నలిస్టుకు నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-నల్లగొండ



వెన్నుపూసకు సర్జరీ చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న వీడియో జర్నలిస్ట్ నగేష్‌కు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో జనయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, పప్పు, నూనెతో పాటు ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే జనయత్రి ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సలహాదారులు జాజాల కృష్ణ, కార్యవర్గ సభ్యులు దాసోజు కృష్ణమాచారి, పగడాల దశరథ, బూరెల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం సరుకులతో...సంపూర్ణ ఆరోగ్యమెలా?

- 40 రోజుల నుంచి అంగన్వాడీలకు పాలు బంద్...
- నాణ్యతలేని పప్పు, బరువు తక్కువ గుడ్లు సరఫరా...
- నేటికీ అందని బియ్యం...

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జన్మనిస్తూ ఏ తల్లి చనిపోకూడదని, జన్మించిన ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాల్లో సంపూర్ణం ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వ లక్ష్యం ఘనమైనప్పటికీ కాంట్రాక్టర్ల కక్కుర్తితో పథకం కాస్త నీరుగారుతుంది. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ, బాలింతలు, మూడు నుంచి ఐదేండ్ల చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో పాలు, గుడ్లు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు.

మండలంలో అంగన్వాడి కేంద్రాల వివరాలు ఇలా...

నకిరేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నార్కెట్‌పల్లి, అక్కనపల్లి సెక్టర్లు కొనసాగుతున్నాయి. మండలంలో 61 ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు, 9 మినీ అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటిలో 60 మంది అంగన్వాడీటీచర్లు పనిచేస్తున్నారు. బాజకుంటలో ఒక టీచర్ పోస్ట్ ఖాళీగా ఉంది. 9 మంది మినీ అంగన్వాడి టీచర్లు, 56 మంది అంగన్వాడీ సహాయకురాళ్ళు పనిచేస్తున్నారు. ఐదు పోస్టు ఖాళీగా ఉన్నాయి. నార్కట్‌పల్లి మండలంలోని 70 అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని జనాభా వివరాలు జూన్ 2022 నాటికి 65,925 మంది ఉన్నారు. ఆరు నెలల నుండి మూడేండ్లలోపు పిల్లలు 1,513, మూడు నుండి ఆరేండ్లలోపు పిల్లలు 977, గర్భిణీలు, బాలింతలు 714 మొత్తం లబ్ధిదారులు 3,204 మంది ఉన్నారు.

అనుబంధ పోషకాహారం..

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలల నుండి మూడేండ్లలోపు పిల్లలకు నెలకు బాలామృతం 2.5 కేజీలు, 16 కోడిగుడ్లు టీహెచార్ రూపంలో అందిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రతి గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 5 ఏండ్ల పిల్లలకు సెంటర్లల్లో వంట చేసి పెట్టడం జరుగుతుంది. పూర్వప్రాథమిక విద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

40 రోజుల నుంచి అంగన్వాడీలకు పాలు బంద్..



అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, మూడు సంవత్సరాల చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు నిత్యం 125 గ్రాములు పాలు అందించాల్సి ఉంది. డిసెంబర్ 10 నుంచి నేటి వరకు అంగన్వాడీ కేంద్రాలకు పాలసరఫర నిలిచిపోయింది. అది కారుల అలసత్వం కాంట్రాక్టర్ల కక్కుర్తి బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు శాపంగా మారింది.

నాణ్యతలేని పప్పు...

అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు మూడు నుంచి ఐదు సంవత్సరాల, చిన్నారులకు నిత్యం మధ్యాహ్న భోజనం వండడం కోసం ప్రభుత్వమే కందిపప్పు సరఫరా చేస్తుంది. పంపిణీదారులు నాణ్యమైన పప్పును సరఫరా చేయకుండా రెండో రకం పప్పును సప్లై చేస్తున్నారు. దీంతో గర్భిణీలు, బాలింతలు కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం చేయడానికి ఆసక్తి చూపడం లేదు. కేంద్రాలకు రావాల్సిన కోటాను పూర్తిస్థాయిలో కందిపప్పును సరఫరా చేయడం లేదని టీచర్లు పేర్కొంటున్నారు.

బరువు తక్కువ గుడ్లు సరఫరా...

సంపూర్ణ పోషకాలు మెండుగా ఉన్న గుడ్లను ప్రభుత్వం ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, మూడు నుంచి ఐదేండ్ల చిన్నారులకు ప్రతిరోజు 50 గ్రాములు ఉన్న కోడిగుడ్డును అందించాలని ఎంచుకుంది. ప్రభుత్వ లక్ష్యం ఘనమైనప్పటికీ గుడ్ల సరఫరాదారులు అధికారుల నిర్లక్ష్యంతో 50 గ్రాములు ఉండాల్సిన గుడ్డు 30 గ్రాములు కూడా ఉండడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. నెలకు 3 విడతల్లో గుడ్లను సరఫరా చేస్తున్నారు. గుత్తేదారులు మూడు విడతల కాకుండా రెండుసార్లు మాత్రమే గుడ్లను సరఫరా చేస్తున్నారు. పూర్తిస్థాయిలో సరఫరా కాకపోవడంతో గర్భిణీ బాలింతలకు చిన్నారులకు అందించాల్సిన స్థాయిలో గుడ్లను ఇవ్వలేకపోతున్నామని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్ల ధర విపరీతంగా పెరగడంతో నాసిరకమైన, బరువు తక్కువ గుడ్లను సరఫరా చేయడంతో లబ్ధిదారులు స్వీకరించడానికి నిరాకరిస్తున్నారు. దీంతో అంగన్వాడీ కేంద్రాలపై ఉన్న, నమ్మకం ఆసక్తి రోజుకు రోజురోజుకు. తగ్గిపోతుంది.

నేటికీ అందని బియ్యం...

అంగన్వాడీ కేంద్రాలలో మధ్యాహ్న భోజనం ఉండేందుకు నేరుగా రేషన్ షాప్ నుంచి అంగన్వాడీ కేంద్రాలకు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రతినెల 10వ తేదీలోపు అందిస్తున్న బియ్యం నేటికీ కూడా రేషన్ షాపు నుండి ఏ ఒక్క అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా కాలేదు. దీంతో అంగన్వాడీ టీచర్లు భోజనం కోసం నిలువ ఉన్న కేంద్రాల నుంచి అరువు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బరువు తక్కువ గుడ్లు తెస్తే నిరాకరించండి
బీ.అంజలి (ఐసీడీఎస్ సూపర్వైజర్)

సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు పంపిణీదారుడు బరువు తక్కువ గుడ్లు తెస్తే నిరాకరించండి. గత 40 రోజులుగా కేంద్రాలకు పాలు సరఫరా కావడం లేదని, ఈ విషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాం. కేంద్రాలకు కందిపప్పు, బియ్యం ఉన్నత అధికారుల ఆదేశం మేరకు సరఫరా జరుగుతుంది.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కనగల్ మండలం పర్వతగిరి గ్రామంలో, గుర్రం పోడ్ మండల కేంద్రం రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలందరూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు వివరాలు గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు శిబిరాలలో ప్రజలు అందరూ కంటి పరీక్షలు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కలిగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కనగల్ ఎంపీడీవో సోమ సుందర్, వైద్య అధికారి డాక్టర్ వరోధిని, గుర్రంపాడ్ ఎంపీడీవో సుధాకర్, వైద్య అధికారి డాక్టర్ భవాని, చక్రవర్తి, వైద్య సిబ్బంది ఉన్నారు.

అవినీతి ఏవోను సస్పెండ్ చేయాలి

- మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో పనిచేస్తున్న అవినీతి ఏవోను సస్పెండ్ చేయాలని భారత విద్యార్థి పేడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యావతి రాథోడ్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ నల్లగొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఎండీ. జాఫర్ కలెక్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని ఆరోపించారు. తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న నేపథ్యంతో గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వాలంటీర్లను నియమించింది. అతను ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా వాలంటరీల నియామకంలో సీనియార్టీ పాటించకుండా డబ్బులకు ఆశపడి డబ్బులు తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఓవర్టేక్ చేస్తున్న ఏవోపైచర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న, ఉపేందర్, రవి, మంగ్తా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నార్కట్‌పల్లి పట్టణంలో నల్లగొండ చౌరస్తాలో ఆర్టీసీ పథకాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటమ్మ మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్టీసీని ఆదరించాలని బస్ పాసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్ నర్సింహ, గ్యారేజ్ ఇంచార్జి యాసిన్ అలీ, ఏడీసీలు పరమేశ్వరులు, మదనాచారి, సిస్టం సూపర్వైజర్ సుధాకర్, సాయినాథ్, ప్రయాణికులు పాల్గొన్నారు.

టెండర్లకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జాతీయ జనాభా రిజిస్టర్ 2015 (ఎన్‌పీఆర్ 2015) మొత్తం పుస్తకాలను ముక్కలు, పల్పింగ్ చేయడానికి టెండర్లు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 24 న సాయంత్రం 4 గంటలలోగా సీల్డ్ కవర్‌తో టెండర్లను జిల్లా కలెక్టర్ కార్యాలయం నల్లగొండ నందు దరఖాస్తు చేయాలని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు టెండర్లను తెరవనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు పుస్తకాలను ముఖ్య ప్రణాళిక అధికారి నల్లగొండ కార్యాలయం వద్దకు వచ్చి పరిశీలించుకోవచ్చు అని పేర్కొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 - 24 సంవత్సరంకు 6 కోట్ల 66 లక్షల బడ్జెట్ అంచనాలు ఆమోదించారు. భవన నిర్మాణాలు, స్వీపర్ చార్జీల పెంపు విషయం చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులు డీపీఆర్‌ఓ శ్రీనివాస్, వయోజన విద్యాశాఖ కార్యాలయ అధికారి నర్సింహరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సెక్టోరల్ అధికారి రాంచందర్, నల్లగొండ డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మలు పాల్గొని చర్చించిన అంశాలపై తీర్మానం చేసి ఆమోదించారు. ఈ సమావేశంలో కార్యాలయ సిబ్బంది నర్సింహరెడ్డి, రాజేశ్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-చిట్యాల

పేదల వాడలో నెలకొన్న డ్రయినేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, పార్టీ మండల కార్యదర్శి అరూరి శీను డిమాండ్ చేశారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కాలనీలో మురికి కాల్వల నీల్లు, ఇండ్ల ముందు నిల్వ ఉండి ఎలికట్టే గ్రామానికి వెళ్ళే దారిలో మురికి నీరు దుర్గంధం, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురికి కాల్వల నీల్లు రైతులు పొలాలలోకి రానివ్వకుండా మట్టి కట్టలు అడ్డు వేయడంతో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తూ కాలనీ వాసులు అంటు రోగాల బారిన పడుతున్నారన్నారు. ఈ సమస్య గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ మెంబరులతో పాటు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దృష్టికి తీసుకుపోయినా పరిష్కారం కాకపోవడం విచారకరమని విమర్శించారు. తక్షణమే సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పేదల వాడలో డ్రయినేజీ సమస్యలను పరిష్కరించకపోతే గ్రామ పంచాయతీ ముందు ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, కల్లూరి కుమార స్వామి, కందగట్ల గణేష్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, కందుల అనిత, సీహెచ్.నర్సింహ చారి, కల్లూరి శత్రజ్ఞ, ఐతరాజు అంజయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బిక్షం, శంకర్, యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్తు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, కేతావత్ బాలునాయక్, మున్సిపల్ వైస్ చైర్మెన్ రహత్ అలీ, తెలంగాణ విద్యుత్తు లైసెన్సింగ్ బోర్డు డైరెక్టర్ పర్వతాలు, మహమ్మద్ రైస్, బొడ్డుపల్లి కృష్ణ, కనకాచారి, సంతోష్, ఇలియాస్ పటేల్, హరికృష్ణ, చందు, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని తొండలవాయి గ్రామానికి చెందిన, నక్క అయోధ్య అనారోగ్యంతో మృతి చెందాగ వారి పార్థివ దేహానికి శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తొట్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి తొట్ల సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. 50వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, జువ్విగూడెం గ్రామ అభివృద్ధి, చైర్మెన్ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మల్లం అంజయ్య, మాజీ సర్పంచులు కంచర్ల కుశాల్‌రెడ్డి, చింత ప్రమీల ఉప సర్పంచ్ చింత సుధాకర్, చింత శరత్, చింత సైదులు, చింతా మహేష్, చిల్ల శ్రీరాములు ఎర్ర గోపాల్ మేడిపల్లి వెంకన్న చింత విక్రం తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం నాయినవానికుంట గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నడ్డి బాలరాజు యాదవ్ అమ్మమ్మ బొల్లిగొర్ల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పరామర్శించి చిత్ర పటానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ గౌరవ సలహాదారుడు చెన్ను సుందర్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు అవుదొడ్డి రాహుల్‌యాదవ్, బాణావత్ శ్రీనునాయక్, నడ్డి నాగరాజు, శ్రీను, వలరాజు తదితరులున్నారు.

మొక్కలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మన చుట్టూ ఉన్న పరిసరాలలో గల మొక్కలకు నీటిని పట్టి సంరక్షించుకోవాలని మున్సిపల్ శాఖ ఈఈ రాములు అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా 35 వ వార్డులో మొక్కలు నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 35 వార్డ్ కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి, డీఈలు అశోక్, వెంకన్న, ఏఈ రవీందర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

24న మండల సర్వసభ్య సమావేశం

నార్కట్‌పల్లి : మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 24న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెగౌని యాదగిరిగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను దొడ్డిదారిన ప్రవేశపెట్టే యత్నం

- ఈనెల 26 న జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే చట్టాలకు నిరసనగా ఈనెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ ట్రాక్టర్ ర్యాలీలో వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసేందుకు కేంద్రం విద్యుత్ సంస్కరణల తేచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి కేంద్రం ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. పెరుగుతున్న ధరలు అదుపు చేయకుండా కేంద్రం నిత్యావసర సరుకుల చట్టం తెచ్చి పేదలపై బారాలు మోపే కుట్ర చేస్తుందని చెప్పారు. ధరల పెరుగుదల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏండ్ల తరబడిగా తాత్సారం చేస్తుందని తెలిపారు. వెంటనే పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. రైతు ఆత్మహత్యల నిరోధక చట్టం చేయాలని చెప్పారు. మోడీ 8 యేండ్ల పాలనలో దేశ వ్యాప్తంగా 4.5లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతు రుణ మాఫీని ఏకకాలంలో అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసినట్టే రవాణ రంగాన్ని నాశనం చేశేందుకు కుట్ర చేస్తుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతుబంధు రైతు రుణమాఫీ రెగ్యులర్ రైతులకు వర్తించే పథకాలు కౌలు రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండా శ్రీశైలం, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణరెడ్డి, రైతు సంఘం నల్లగొండ పట్టణ పిన్నపు రెడ్డి మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు మృతి

- అశ్రు నివాళ్ళు మధ్య వీడ్కోలు
- హరిబాబు మృతి పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని దుబ్బా తండా సర్పంచ్ మాలోతు అంజమ్మ కుమారుడు, మండల బీఆర్ఎస్ నాయకులు మాలోతు హరిబాబు శుక్రవారం మృతిచెందారు. ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు వెళ్తూ మార్గ మధ్యలో హై బీపీకు లోనై కోదాడ వద్ద కుప్పకూలిపోయాడు. వెంటనే అతని హైదరాబాద్ తరలించారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అవ్వడంతో శుక్రవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు హుటాహుటిన కిమ్స్ ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం మృత దేహాన్ని దుబ్బ తండకు తరలించగా తండ గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామంలో అశ్రునివాళ్ళ మధ్య అంతక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలపై ప్రయత్నం చేయకుండా సామాజిక సేవ చేయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నాడని తెలిపారు. అతని మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మెన్లు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబునాయక్, శ్రీనివాస్ నగర్ సర్పంచ్ వెంకటరమణ చౌదరి, మండల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

పదోన్నతులలో 10శాతం రిజర్వేషన్ అమలు పరచాలి

- మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యాశాఖలో పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్న ప్రతి పోస్ట్‌లో 10శాతం రిజర్వేషన్ అమలుపరి చేలా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతూ దశరథ నాయక్ మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంత్‌తో సంబంధం లేకుండా పదోన్నతి కల్పించనున్న ప్రతి పోస్టులో గిరిజన రిజర్వేషన్ ప్రకారం రోస్టర్‌లో అవకాశం కల్పించాలని కోరారు. కొత్త రోస్టర్ ప్రకారం పదోన్నతిలో రిజర్వేషన్ అమలుచేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కచ్చితంగా రిజర్వేషన్ అమలు పరిచేలా రాష్ట్రంలోని అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేశామని, బంజారా ఉద్యోగ సంఘం సూచనను దృష్టిలో పెట్టుకొని మరోసారి విద్యాశాఖ అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశిస్తామన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో డివిజనల్ డిప్యూటీ స్టాటికల్ అధికారులు లస్కర్ నాయక్, కిషన్‌నాయక్, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు శంకర్ నాయక్, పంతులు నాయక్, లాలూ నాయక్ తదితరులు ఉన్నారు.

560 జీవోను అమలు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

560 జీవోను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కళ్ళు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే విధంగాచర్యలు చేపట్టాలని, వృత్తిలో ప్రమాదాలు జరగకుండా మరణాలు సంభవించకుండా చూడాలని కోరారు. అందుకోసం ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితులు కనుగొనంగా వృత్తిలో మార్పులు తీసుకురావాలని కోరారు.




2021-2022 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు తాడి కార్పొరేషన్‌కు ఇవ్వాలని సేఫ్టీ మోకుద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, జిల్లా గౌరవాధ్యక్షులు పానుగుల్ల అచ్చాలు, జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేపు స్కైబాబా 'దిలేర్' పుస్తకావిష్కరణ

- ముఖ్య అతిథిగా సినీ దర్శకులు వేణు ఊడుగుల

నవతెలంగాణ-నల్లగొండ



కవి, కథకుడు, ముస్లింవాద సాహిత్యకారుడు, బహుజన ఉద్యమ కారుడు స్కైబాబా రచించిన దిలేర్ కవితా పుస్తకం ఆవిష్కరణ సభ ఆదివారం సాయంత్రం నల్లగొండలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ దర్శకులు, కవి వేణు ఊడుగుల హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి కవి, విమర్శకులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, మోత్కూరు శ్రీనివాస్, డాక్టర్ పగడాల నాగేందర్, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ బెల్లి యాదయ్య, అంబటి వెంకన్న, దాసోజు లలిత, వాగ్గేయకారులు మచ్చ దేవేందర్, మహమ్మద్ నజీరుద్దీన్, ఊదరి వెంకటేశం, చిత్రం ప్రసాద్, గాదె వెంకటేష్, డాక్టర్ మహమ్మద్ హసేనా, బీమార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE (SPL. EXCISE) : AT NALGONDA
O.S.NO. 361 OF 2016

Between:
Mareddy Srinivas Reddy ...Plaintiff
AND
Sk. Saleem and others ....Defendants

To: Defendant No.2 to 4
D-2: Sk. Ishaq, S/o. Ibrahim, aged: 38 years, Occ: PC NO.1594, R/o. H.No. 12-118/3, Officers colony, Nakrekal village and mandal, Nalgonda district.
D-3: Gutha Mahener Reddy @ Madhava Reddy, S/o. Ramanarsimha Reddy, aged: 57years, Occ: PC No.422, R/o. Ranga Reddy Nagar, Nakrekal village and mandal, Nalgonda district.
D-4: Md. Farooq Ahmed, S/o. Md. Janimiya, aged: 43 years, Occ: PC No.2087, R/o. Santhosh Nagar colony, Nakrekal village and mandal, Nalgonda district.

NOTICE

Please take notice that the above named plaintiff has been filed the above case against the defendants for seeking the relief for recovery of money basing on the promissory note; before the Hon'ble court. The said case is posted on 04-02-2023 foryour appearance. Therefore; you are hereby directed to appear before the Hon'ble court either in person or through an advocate on 04-02-2023 at 10-30 A.M. If you fails to appear before the Hon'ble court; the matter will be heard and determined according tolaw.

(BY ORDERS OF THE HON'BLE COURT)
Sd-
J. BHASKAR REDDY,
ADVOCATE, NALGONDA.

Nalgonda
Dt.20.01.2023



మట్టపల్లి దేవస్థానం చైర్మెన్‌కు మాతృవియోగం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మఠంపల్లి మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మెన్ మట్టపల్లిరావుకు ఆయన సోదరుడు విజయ్ మాతృమూర్తి అనసూయమ్మ శుక్రవారం పరమపదించారు.ఈ సందర్భంగా హుజూర్‌నగర్‌లో గల ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు, బంధువులు వెళ్లి సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనాజీపురంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని డీఎంహెచ్ఓ కోటాచలం శుక్రవారం సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య సిబ్బంది విధిగా కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, ప్రోగ్రాం ఇన్‌చార్జి,ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ శిరీష, డాక్టర్ స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్, రాజు, వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్ ఎస్పీ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మునగాల

మండలపరధిలోని మాధవరం గ్రామానికి చెందిన, వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి ఇటీవల మరణించారు.ఈ సందర్భంగా పలువురు సీపీఐ(ఎం) నాయకులు శుక్రవారం ఎస్పీ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, వట్టెపు సైదులు,మిట్టగణుపుల ముత్యాలు, కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్‌సైదా, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు ఆరెరామకృష్ణారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు సోమయ్య పాల్గొన్నారు.



ఫిబ్రవరి ఒకటిన ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సు

నవతెలంగాణ-తిరుమలగిరి

కార్మిక చట్టాలు- సంక్షేమపథకాల అమలుకోసం ఫిబ్రవరి ఒకటిన తిరుమలగిరి పట్టణంలో జరిగే ఐఎఫ్‌టీయూ జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ భూక్య రాంజీ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని కోరారు.కార్మికచట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆస్తులను అంబాని, ఆదానిలకు కట్ట బెట్టి ప్రభుత్వ ఆస్తులను ప్రయివేట్‌పరం చేసి ఎనిమిది గంటల పనిని 12 గంటలుగా మార్చి, కార్మికులను తగ్గించి, కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ ఆస్తులను దారాదత్తం చేసి కార్మిక వ్యవస్థ లేకుండా చేసే దిశగా ప్రయాణిస్తున్న కేంద్ర రాష్ట్ర చర్యలను తిప్పికొట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో నాయకులు గులాం, కొమిరే రమేష్, పుప్పాల అంజయ్య, వాజిద్, ధరావత్ సునీల్, చెరుకుసైదులు, శోభన్, సందీప్ పాల్గొన్నారు.

'కంటివెలుగు' కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని 47వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగుకేంద్రాన్ని కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సదుపాయాలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.కంటి వెలుగు కేంద్రానికి వచ్చే వారికి అన్ని రకాల పరీక్షలు జరిపి వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.కంటివెలుగు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.వార్డు కమిటీకి ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేసిన సందర్భంగా వార్డు కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కుమ్మరికుంట్ల వేణుగోపాల్ మాట్లాడుతూ పదవులు ఉన్న లేకున్నా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని, నిత్యం ప్రజాసేవలో తరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్ష,మెప్మా జిల్లా కోఆర్డినేటర్ రమేష్‌నాయక్, జిల్లా ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది శ్రీనివాస్‌యాదవ్,కాంగ్రెస్ పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు చెరుకు మణికంఠ, నాగరాజు, విజయ్, నాగభూషణం, నాగేందర్, వినయ్,వంశీ, కర్నాకర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్,వైద్య సిబ్బంది,మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



సూర్యాపేటలో...

తిరుమలగిరి : సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కోరారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన ప్రసంగించారు.దారిద్ర్య రేఖకు దిగువనన్న నిరుపేదలు దూర ప్రాంతాలకు వెళ్లి కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నారనే ఉద్దేశంతో అందరికీ అందుబాటులోవైద్యం ఉండాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయల వ్యయంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు.ఈ సందర్భంగా పలువురు నిరుపేదలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, తిరుమలగిరి ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత నురేందర్ రావు, జెడ్పీటీసీ దూపాటి అంజలి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీ రాజశేఖర్, సర్పంచ్ ఎన్.శాతవాహనరావు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

పెన్‌పహాడ్ : మండలపరిధిలోని జల్మాల్‌కుంట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం పరిశీలించారు.కంటి పరీక్షల నిర్వహణను పరిశీలించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాలజానకిరాంరెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, సర్పంచ్ రెచల్ నాగేందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, తూముల ఇంద్రసేనారావు, వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని మూసీఒడ్డు సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ బోయబోయిన వెంకటరమణ శుక్రవారం ప్రారంభించారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని 55 గేదెలకు సంతాన ఉత్పత్తి చికిత్సలను నిర్వహించారు.సన్న, చిన్న కారు రైతులకు గ్రామాలలో పశు సంపద, పాల ఉత్పత్తి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తుందని బోయబోయిన భిక్షం అభిప్రాయపడ్డారు.స్థానిక రైతాంగం అవసరం మేరకు తమ గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటుచేసి, రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చి, చికిత్సలు అందించిన పశు వైద్యాధికారులను సర్పంచ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యులు శ్రీకాంత్, శంకర్‌రావు, సీహెచ్.నాగేంద్ర, ఓఎస్‌లు నాగరాజు, వంశీలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



సతీష్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-మద్దిరాల

బెడద సతీష్ అకాల మరణం ఆయన కుటుంబానికి తీరని లోటని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ అన్నారు.మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బెడద సతీష్ వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్‌తో దుక్కిదున్నుతున్న సమయంలో ట్రాక్టర్ పల్టీ కొట్టి గురువారం సాయంత్రం మృతి చెందాడు.మృతుని పార్థీవదేహానికి శుక్రవారం ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్‌రావు, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామఅధ్యక్షులు మారెల్లియాకయ్య,రైతుబంధు సమితిగ్రామ కోఆర్డినేటర్ ప్రతాప్,బీఆర్ఎస్ మండలనాయకులు బెడదవెంకన్న,అంకటిసోమయ్య, గుండాలగంగయ్య,వెంకన్న,మేకల అరుణ్‌కుమార్,కోడిమహేష్,తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండలపరిధిలోని యండ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దండి అంతయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రమేష్ టీషర్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఇటీవల పాఠశాలకు రూ.40 వేల విలువగల సీసీ కెమెరాలు అమర్చామన్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పద్మ మాట్లాడుతూ రమేష్ సేవలు అభినందనీయమన్నారు.అడిగిన వెంటనే పాఠశాల విద్యార్థులకు రూ.60 వేల విలువగల టీషర్టులు పంపిణీ చేస్తామన్నారు.పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా రమేష్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటనాగిరెడ్డి, యాదగిరిరెడ్డి ,జానయ్య, సతీష్,దశరథ, రవి,పరుశరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాలో ఫొటో సిమిలర్ ఎంట్రీస్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఓటరు జాబితాలో ఉన్న ఫొటో సిమిలర్ ఎంట్రీస్ (పీఎస్ఈ) త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయ్యేలా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి కలెక్టర్లతో జాతీయ ఓటర్ దినోత్సవం, పీఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానం ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25 న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి జిల్లాలో ఎన్నికల కమిషన్ చే జారీ చేసిన సాంగ్ ను మైక్ ల ద్వారా వినిపించిన అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించాలని,80 సంవత్సారాలు వయస్సు పైబడిన ఓటర్ లను, నూతన ఓటర్ లను సన్మానించుకోవాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు.కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్ మాట్లాడుతూ జిల్లాలో పీఎస్ఈ ఎంట్రీ పరిష్కారం కోసం 100 శాతం ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఆధార్ లింక్ 89శాతం పూర్తి చేశామన్నారు.నూతన ఓటరుకార్డు పంపిణీ పోస్టల్ ద్వారా జరుగుతున్నదన్నారు.ఓటరు దినోత్సవం వేడుకలను సూచనల మేరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు,ఆర్డీవోలు రాజేంద్రకుమార్, వెంకారెడ్డి, కిషోర్‌కుమార్, ఎలక్షన్ సిబ్బంది పద్మారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.





గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వధ్యేయం

నవతెలంగాణ-నూతనకల్

గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని తాళ్ళసింగారం గ్రామంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య ప్రత్యేక నిధుల నుండి రూ.15 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్ల నిర్మాణపనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పించడం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడిలింగారెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి,సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి, గ్రామ అధ్యక్షులు తాడూరి సైదులు, మరికంటి పరమేష్,తాడూరి లింగయ్య, జటంగి వెంకన్న, చౌగానియాదగిరి, తండు మహేష్, మరికంటి సైదులు,సైదిరెడ్డి, లింగయ్య, భాస్కర్, శ్రీహరి, రంగారెడ్డి, శ్రీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మైహోమ్‌కు ఇంటర్నేషనల్ అవార్డు

నవతెలంగాణ-మేళ్లచెర్వు

గోవాలో జరిగిన గ్రీన్‌టెక్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రీన్ టెక్ ఇంటర్నేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ విభాగంలో మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ ఇంటర్నేషనల్ అవార్డును అందుకుంది.ఈ అవార్డును గోవాలో జరిగిన కార్యక్రమంలో పరిశ్రమ ఏవీపీ పంకజ్‌కుమార్ అందుకున్నారు.ఈసందర్భంగా మేళ్ళచెర్వు యూనిట్ ప్రెసిడెంట్ వర్క్స్,యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి సిమెంట్ విభాగంలో సేఫ్టీ,హెల్త్ విభాగంలో మేళ్లచెర్వు యూనిట్‌కు ఇంటర్నేషనల్ అవార్డు రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు.సేఫ్టీ, హెల్త్ విభాగంగా మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలు అలాగే పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల భద్రత,ఆరోగ్యం కోసం యాజమాన్యం చేస్తున్న కృషిని విధి, విధానాలను పరిశీలించి గ్రీన్‌టెక్ ఫౌండేషన్ ఈ ఇంటర్నేషనల్‌కు ఎంపిక చేసిందని తెలిపారు.



ఎస్పీ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

నవతెలంగాణ-మునగాల

వికారాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి కుటుంబాన్ని శుక్రవారం గిరిజన సంక్షేమ, మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శించారు.ఈ నెల18 ఎస్పీ స్వగ్రామమైన మాధవరంలో తండ్రి హనుమారెడ్డి మృతి చెందారు. ఈ సందర్భంగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.హనుమారెడ్డి మరణం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.నివాళులర్పించిన వారిలో మునగాల ఎంపీపీ ఎలకా బిందునరేందర్‌రెడ్డి, నాయకులు ఎలకా వెంకటరెడ్డి ,పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-అర్వపల్లి

జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి ప్రత్యేక దీవెనలు అందు కున్నారు. మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ జన్మ దినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అన్నదానం నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత రామ లింగయ్య,కానుక శ్రీనివాస్,పులిచర్ల ప్రభాకర్, కడారి నరేష్, పులిచర్ల ప్రభు, రాంబాబు, దావుల లింగయ్య, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థులు తమ భయాందోళనల్ని విడిచి పెట్టి సంపూర్ణమైన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని, ఈనాటి వైజ్ఞానిక సమాజంలో మారుతున్న సాంకేతికతను అర్థం చేసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని వెలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, పీఆర్టీయూ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కమలాకర్‌రావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్‌రావు, ధర్మారపు వెంకటయ్య,చంద్రశేఖర్, లింగారెడ్డి,పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఎర్ర హరికిషన్,చంద్రశేఖర్, రవీందర్, మధు, ఖాజాసాబ్, రవీందర్,సత్యానారాయణ, సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు, పాలడుగు జలంధర్, సోమేశ్, కమలాకర్, యాదగిరి, ప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయండి

- ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

సిబ్బంది, అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని, అందరూ ఒక టీంలాగా పనిచేస్తే లక్ష్యాలను చేరుకుంటామని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన జిల్లా పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.పరస్పరం సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయడం వల్ల విధుల్లో ఒత్తిడి అనేది తగ్గుతుందని తెలిపారు. బాగా పనిచేసే సిబ్బందికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని రివార్డ్స్ అందుతాయని పేర్కొన్నారు.పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంటలిజెన్స్ బాగా సేకరించాలన్నారు.ఏమైనా అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు సమాచారంతో నిరోధించవచ్చన్నారు.సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సాదరంగా ప్రవర్తించి వారికి భరోసా, నమ్మకం కలిగించే విధంగా రిసెప్షన్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా పని చేయాలని కోరారు.కమ్యూనిటీ కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉండి సామాజికరుగ్మతలు, చట్టాలు, భద్రత పై అవగాహన కల్పించాలన్నారు.ప్రతి ఫిర్యాదుపై, ప్రతి సమస్యపై స్టేషన్‌హౌస్ అధికారి పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు.స్టేషన్‌లో పెండింగ్ లేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.పోలీసింగ్ విధివిధానాలపై, స్టేషన్ నిర్వహణపై డీఎస్పీలు,సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. సిబ్బందికి అవసరమైన సలహాలు,సూచనలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి,ఏఓ సురేష్‌బాబు,స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, సర్కిల్ సీఐలు సోమనారాయణసింగ్, రాజేష్, నాగార్జున, రాజశేఖర్, శివశంకర్, ఆంజనేయులు, పీఎండీ ప్రసాద్, రామలింగారెడ్డి, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఆర్ఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



దృష్టిలోపాల నివారణే కంటి వెలుగు లక్ష్యం

- డీఐఓ వెంకటరమణ

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించకుండా వైద్య శిబిరానికి వచ్చే వారికి మంచి సౌకర్యాలు కల్పించాలని డీఐఓ డాక్టర్ వెంకటరమణ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంతో పాటు,తూర్పుగూడెంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు వైద్య శిబిరాలను సందర్శించి మాట్లాడారు.కంటి వెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.దృష్టిలోపాల నివారణే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని సూచించారు.శిబిరానికి వచ్చే ప్రజలకు కల్పించిన ఏర్పాట్లు, వైద్య బృందం పనితీరు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నాగునాయక్,స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య,ఎస్‌హెచ్ఓ డేనియల్‌కుమార్,హెల్త్ అసిస్టెంట్లు గాజులసోమయ్య, చారి,యాదగిరి,ఏఎన్ఎంలు భారతి,జయమ్మ, నాగలక్ష్మి స్వర్ణలత,ఉమ,శైలజ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని కందులవారిగూడెంలో బొలిశెట్టిశంకర్‌కు రూ.41 వేలు, రమణారెడ్డికి రూ.23,500కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, ఎంపీపీ లక్కమల్ల జ్యోతిచేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి అనంతు శ్రీనివాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, సర్పంచ్ వేము ప్రియాంకఅనంతరెడ్డి, కల్లూరు గ్రామసర్పంచ్ పల్లెపంగ నాగరాజు, మండలయూత్ అధ్యక్షులు నందిపాటి హిందూజా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నందిపాటి గురవయ్య, సీనియర్ నాయకులు మాలోతు నాగునాయక్, గ్రామఅధ్యక్షులు ఊట్కూరి లచ్చిరెడ్డి, గ్రామయూత్ అధ్యక్షుడు పొడిశెట్టి నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...

హుజూర్‌నగర్‌రూరల్ : మండలపరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన చీకూరి శ్రీకాంత్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందినందున అతడికి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ద్వారా మంజూరైన రూ.36 వేల సీఎం సహాయనిధి చెక్కును శుక్రవారం అతడికి ఎంపీటీసీ చీకూరి రాజు అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్లు సుందరయ్య, గ్రామశాఖ అధ్యక్షులుహుస్సేన్, చీకూరి సోమయ్య, నేలకొండ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ -ఆలేరు రూరల్



అర్హులైన పేదలందరికీ వ్యక్తిగత ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు .శుక్రవారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ వ్యక్తిగత ఇండ్ల నిర్మాణంకోసం రూ.3 లక్షల ఇవ్వాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సంగీ రాజు ,బోడ భాగ్య ,కాసం రమేష్ ,బోడ హనుమంతు, తీగల లక్ష్మి ,ఎల్లయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

శంకరయ్యకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండలంలోని సర్నేనిగూడేం గ్రామానికి చేందిన మాజి వార్డు సభ్యులు రూపని శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున విషయం తెలుసుకున్న ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి శుక్రవారం శంకరయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్నే రాణి, నంద్యాల భిక్షం రెడ్డి, వార్డు సభ్యులు మల్లయ్య, గంగయ్య, గంగదేవి జంగయ్య, గ్రామశాఖ కార్యదర్శి నిల్ల ధమోధర్, నకిరేకంటి కుమార్ ఉన్నారు.

సీఎస్ , సీపీలను కలిసిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి, రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ ను శుక్రవారం ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హైదరాబాద్‌లో వారి కార్యాలయాల వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి లడ్డూ ప్రసాదం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో తమ మార్క్ చూపాలని ఆమె ఆకాంక్షించారు. ఆయా శాఖలకు ప్రభుత్వపరంగా పూర్తి మద్దతు తెలియజేస్తామన్నారు.

14,750 ఎపిక్ కార్డులు పంపిణీ

- కలెక్టర్ పమేలా సత్పతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

జిల్లాలో 14,750 ఎపిక్ కార్డులు పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతున్నదని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి రవికిరణ్ తో కలిసి శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాతీయ ఓటరు దినోత్సవం, ఫోటో సిమిలరీ ఎంట్రీలు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, ఆధార్ అనుసంధానం ప్రక్రియలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి వివరిస్తూ, జిల్లాలో 14,750 ఎపిక్ కార్డులు పోస్ట్ ఆఫీస్ ల ద్వారా డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ఫోటో సిమిలరీ ఎంట్రీలు సంబంధించి 14,259 గుర్తించామన్నారు. వాటి వెరిఫికేషన్ జరుగుతున్నదని తెలిపారు. వచ్చే మార్చి లోగా ఆధార్ లింకేజీ వంద శాతం పూర్తి చేయనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం వి



భూపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు పాల్గొన్నారు.

మెగా హెల్త్‌క్యాంపు ప్రారంభం

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని హాజీపూర్ గ్రామంలో ఏఐజి గచ్చిబౌలి హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన మెగా హెల్త్‌క్యాంపును శుక్రవారం సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో భాగంగా ఇండోస్కోప్, అల్ట్రా సౌండ్, ఈసీజి, రక్తపరిక్షలు, షుగర్, బీపీ హైట్, వైట్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి పదివేల వరకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాల్ రాజు ,వార్డ్ సభ్యులు, ఎండోస్కోపీ డాక్టర్ శుభంకర్, అల్ట్రా సౌండ్ డాక్టర్ శశాంక్ అక్షిత్ రెడ్డి,డాక్టర్ ప్రసన్న, ప్రవల్లిక, ఖ్వాజా, ల్యాబ్ టెక్నీషియన్ సాయి కుమార్, నర్సులు సరిత, సౌందర్య, కృష్ణవేణి, సభ్యులు పూర్ణ, సుబ్బు, సురేష్, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన వట్టిపల్లి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, గుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ ఎర్రోళ్ల బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు మోటే బాల మల్లేశం, భూపతి యాదగిరి ,జూకంటి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



గొర్రెల చోరీలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి : :జీఎంపీఎస్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాత్రిపూట పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి, దొంగతనాలను అరికట్టాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం భువనగిరి అధ్యక్ష, కార్యదర్శులు దేవునూరి బాలయ్య, పాక జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 16 వ 3 మేక పోతులు, ఈ నెల 18వ తేదీన 5 మేకపోతులు భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేశారు. శుక్రవారం గొర్రెల కాపరి గులాని నర్సింహ మంద వద్దకు వారు వెళ్లి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట మండలాల్లో గొర్రెల దొంగతనాలను అరికట్టేందుకు పోలీసు శాఖ వారు రాత్రిపూట పోలీస్తే పెట్రోలింగ్ పెంచి దొంగతనాలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమన బాలయ్య, బిట్టుకూరి లక్ష్మన్, బిట్టుకూరి బాలరాజు, వార్డు మెంబర్ నగేష్ బాల్ల రవి , గులాని నరసింహ,రాములమ్మ, అశోక్ ,శశి పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ- భువనగిరిరూరల్



భువనగిరి మండలం బోల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న నందనం కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హంధత్వ నివారణ తెలంగాణకు ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ బొల్లెపల్లి వైద్యాధికారి డాక్టర్ యామిని, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాంచన, ఆప్టోమెట్రిస్ట్ సాయి ప్రసన్న హెల్త్ సూపర్వైజర్ లో నవీన్, ప్రపుల్ల,హెల్త్ అసిస్టెంట్ సురేష్ వినోద సబిత సునంద ,డేటా ఎంట్రి ఆపరేటర్ సుగుణ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన మంగళంపల్లి సత్తయ్య మృతిచెందాడు. కుటుంబానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ జిలుగు కవిత సతీష్ పవన్ తన తల్లి జిలుగు వీరమని జ్ఞాపకార్థం రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్పంచ్ పలేర్ల నర్సింహ, టి ఆర్ యస్ గ్రామ శాఖ పలెర్ల జహంగీర్, పాలేర్ల బాలస్వామి, జిడికపల్లి ఎల్లయ్య తండా ఎలెందర్ లగ్గల నవీన్, మిరియాల స్వామి, బొడ ఆంజనేయులు, నారిగడప పోచాలు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బడీడు పిల్లలను పాఠశాలలలో చేర్పించాలని మండల విద్యాధికారి జంగిటి కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బడి బయట పిల్లల సర్వేలో భాగంగా వివిధ పాఠశాలల పరిధిలో సి ఆర్ పి లు 6 నుండి 14 ఏండ్ల పిల్లలసర్వే నిర్వహించారు .వలస వచ్చిన వారి పిల్లలను యజమానులే ఆ చిన్నారుల భాధ్యత తీసుకొని బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలన్నారు. చేయని పక్షంలో ఆర్టిఇ యాక్ట్ ప్రకారం చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల విద్యా కార్యాలయ సిబ్బంది తిరుపతి, బాబా తదితరులు పాల్గొన్నారు.

పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరు చేయబడిన మంచినీటి పైప్ లైన్ నిర్మాణానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే , జెడ్పీటీసీ కుడుదుల నాగేష్ శుక్రవారం శంకుస్థాపన చేశారు .ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, కో ఆప్షన్ సభ్యులు గౌస్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి ,శ్రీనివాస్ రెడ్డి, శౌరి ,పల్లె సంతోష్ ,దూడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.5 లక్షలు మంజూరు

మండలంలోని గొలనుకొండ గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేశారు. అనంతరం పనులు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీ రా మల్లయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి ,కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ,నర్సింలు ,బిక్షపతి ,వీరస్వామి, ప్రధానోపాధ్యాయులు మల్లయ్య ,పీఈటి పూల నాగయ్య పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ కార్మికుల నియామకంలో అక్రమలపై ఫిర్యాదు

నవతెలంగాణ - భువనగిరి



భువనగిరి పురపాలక సంఘం అవుట్‌సోర్సింగ్ కార్మికుల నియామకంలో జరిగిన అక్రమాలపై, కమిషనర్‌పై విచారణ జరిపించాలని కోరుతూ కాంగ్రెస్ కౌన్సిలర్లు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కమిషనర్ .సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ అధికారి డాక్టర్ వి. సత్యనారాయణ కి ఆర్డిఎంఎ శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ, 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ 189 మంది దరఖాస్తులు చేసుకోగా వాళ్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్ ఇష్టానుసారంగా 28 మందిని రిక్రూట్‌మెంట్ చేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ కార్మికులను తామే రిక్రూట్‌మెంట్ చేసుకుంటామని జిల్లా కలెక్టర్ కి చెప్పి ఎంప్లాయిమెంట్ ఆఫీస్ నుండి వచ్చిన దరఖాస్తులన్నీ తీసుకొచ్చారన్నారు. దరఖాస్తు చేసుకున్న 189 మందికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కమిషనర్ ఏకపక్షంగా 28 మందిని రిక్రూమెంట్ చేసుకున్నారన్నారు. ఆల్ఫా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టర్ లెటర్ తీసుకొని కాంట్రాక్టర్ కు కూడా సంబంధం లేకుండా కమిషనర్ 28 మంది పేర్లు ప్రకటించారన్నారు. ఆ 28 మంది కార్మికులలో కూడా రాయగిరి గ్రామానికి సంబంధించిన ఏడుగురు ఒకే కుటుంబానికి చెందిన వారన్నారు. కమిషనర్ ఇష్టానుసారంగా రిక్రూట్‌మెంట్ చేసుకున్న 28 మంది పైన తగు విచారణ జరపాలని డిమాండ్‌చేశారు.

ఆల్ఫా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్ట్ ను వెంటనే రద్దుపరిచి తిరిగి టెండర్ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.

పంట కాలువ పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ- వలిగొండ రూరల్



మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామం నుండి జాలు కాలువ గ్రామం వరకు దివిస్ వారి సహకారంతో చేపట్టిన పంట కాలువ పూడికతీత పనులను శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచులు వంగాల బిక్షపతి గౌడ్, మద్దెల సందీప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ఈ కాలువ వల్ల రెండు గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు దివిస్ వారు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దివిస్ వారికి రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ నరసింహ, రేగు మల్లేష్, నరేందర్ రెడ్డి, కృష్ణ, దివిస్ సి ఎస్ ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకట్ రాజు, అంకం రావు, సాయి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

టీఆర్ హెచ్ ఎస్ అధ్యక్షునిగా ఏపూరి సతీష్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి మండల కమిటీ ఆద్యక్షులు ఏపూరి సతీష్ ను నియమించారు. శుక్రవారం నియామక పత్రాన్ని ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సుధాకర్ రెడ్డి చేతుల మీదగా జిల్లా ప్రధాన కార్యదర్శి కండగట్ల లింగారెడ్డిఅందజేశారు. ఈ సందర్భంగా ఏపూరి సతీష్ మాట్లాడారు. నూటికి 60శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంలో ఉన్నారన్న విషయాన్ని పాలకులు మరువొద్దన్నారు. రైతు హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎంతో నమ్మకంతో నియామకం చేసిన రాష్ట్ర,జిల్లా కమిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూన్నానన్నారు. ఈ కార్యక్రములో జిల్లా నాయకులు బంధారపు రాజుగౌడ్, కండగట్ల వెంకట్ రెడ్డి,గోపగోని లింగస్వామి తదితరులుపాల్గొన్నారు.

సీఈవో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు సంవత్సరాల రికార్డులను పరిశీలించారు. అనంతరం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి వెళ్లారు. అక్కడ ఉన్న వన నర్సరీలను,పల్లె ప్రకృతి వనాలను,అంగన్వాడి కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఆయన వెంట ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జడ్పిటిసి వీరమల్ల భానుమతి,జిల్లా పరిషత్ సూపర్డెంట్ సుధాకర్ చారి,ఎంపీడీవో రాములు, కొత్తగూడెం గ్రామ సర్పంచ్ దోనూరి సుశీల, మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సిబ్బంది ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి వాట్సప్ గ్రూపు చేయూత



నవతెలంగాణ -మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్‌కు చెందిన నిరుపేద మహిళ మెండె శోభ మృతి చెందగా దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండటంతో మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యులు స్పందించి శుక్రవారం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితినివాట్సాప్ గ్రూపులో పోస్టు చేసి సాయం కోరగా స్పందించిన గ్రూపు సభ్యులు దహన సంస్కారాల కోసం తక్షణ సాయంగా రూ.15 వేలు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణిశ్రీకాంత్ స్పందించి ఆ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూపు సభ్యులు దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కోమటి మత్స్యగిరి, ఎస్ఎన్.చారి, వెలిమినేటి జహంగీర్, కాపర్తి సైమన్, తమ్మినేని శ్రీనివాస్, కొయ్యలకారి నరేందర్, ఎడ్ల నరేష్, అవిశెట్టి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క ఆకు తొలగింపు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత నిధులతో రెండు హిటాచి లతో చేపట్టిన భీమ లింగం కాలువ ముద్దాపురం వరకు కట్ట పక్కన ఉన్న కంపచెట్లు, గ్రీస్ గడ్డి, గుర్రపు డెక్క ఆకును తొలగించే కార్యక్రమం వారం రోజుల నుండి జరుగుతుంది. ఈ పనులను లింగరాజుపల్లి సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, ముద్దాపురం సర్పంచ్ పెద్దిరెడ్డి ఉప్పల్ రెడ్డి పరిశీలించారు. వారు మాట్లాడుతూ 30 గ్రామాల రైతులు పైళ్ల శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లింగరాజు పల్లి ఉపసర్పంచ్ బొడిగె రాజ్ కుమార్, ముదిరాజ్ సంఘ మాజీ అధ్యక్షులు పెద్ద గోని రాజు ముదిరాజ్, సంఘం ప్రధాన కార్యదర్శి బుంగమట్ల పాండు, సింగారపు శీను, సింగారపు నరసింహ రైతులు పాల్గొన్నారు.



తొంట కృష్ణకు సన్మానం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ట్రూ టీచర్స్ కోయలిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆత్మకూరు(ఎం) మండలంకొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు తొంట కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రహదారి బంగ్లాలో భువనగిరిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ట్రూ టీచర్స్ కోయలిషన్ , దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనముగా సన్మానం చేశారు.టిటిసి జిల్లా అధ్యక్షులు బండారు యాదయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, బండారు రవివర్ధన్, బట్టు రామచంద్రయ్య, తొంట యాదగిరి,బట్టె సుదర్శన్,నాగమల్లు, సత్యం, మల్లేష్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింతకింది సత్యనారాయణ కుటుంబానికి పద్మశాలి చేయూత సభ్యులు శుక్రవారం పట్టణంలోని క్రాంతి నగర్ కాలనీలో సత్యనారాయణ కుటుంబ సభ్యులకు, పద్మశాలి కి చేయూత కన్వీనర్ డాక్టర్ చింతకింది మురహరి 50 కిలోల బియ్యం పంపిణీచేశారు.. ఈ కార్యక్రమంలో చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, డాక్టర్ చింతకింది రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేల విరాళం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని సారాజిపేట గ్రామాని నిరుపేద కుటుంబానికి చెందిన శివ నివాసం లేకపోవడంతో ఇటీవల భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన 50 వేల రూపాయలు శుక్రవారం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు కంతి నాగరాజు ,దూడల సంతోష్ కుమార్, సిద్దులు, శ్రీధర్, లింగమూర్తి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రంలో గాంధీనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌చిప్పలపల్లి మహేందర్ నాథ్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనిర్వహించే క్రీడా పోటీలు గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తేవడానికి ఎంతోదోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల పరమేష్, మెంట నగేష్, ఎన్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండల పరిధిలోని తుర్కపల్లి నుండి మొగిలిపాక గ్రామం వరకు తుర్కపల్లి నుండి పల్లెర్ల గ్రామం వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా వెంటనే మార్చి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి గ్రామంలో జరిగిన ఆ పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి నుండి మొగిలిపాక గ్రామం వరకు మూడు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే తుర్కపల్లి నుండి మొగిలిపాక వరకు బీటీ రోడ్డును నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా తుర్కపల్లి నుండి పల్లెర్ల వరకు మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, శాఖ కార్యదర్శి ఉప సర్పంచ్ వెల్మకన్నె బాలరాజు పాల్గొని మాట్లాడారునాయకులు మాజీ సర్పంచ్ సల్ల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వలుసం స్వామి,తుమ్మల సంజీవరెడ్డి,నర్సిరెడ్డి, బొక్క వెంకటరెడ్డి,సల్ల రాజయ్య, వనం మురళి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతానికి కృషి చేయాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత చేపట్టిన కంటి వెలుగు ప్రోగ్రాం విజయవంతనికి వైద్యులు ,సిబ్బంది కృషి చేయాలని యాదాద్రి డివిజన్ కంటి వెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ పాపారావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కంటి వెలుగు ప్రోగ్రాంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిహెచ్ నాగేష్ తో కలిసి యంత్ర పరికరాలు, దగ్గర చూపు కండ్లద్దాలను పంపిణీని పరిశీలించారు . కంటి వెలుగు ఇంచార్జ్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పురుషుల 62 స్త్రీలు 71 మొత్తం 133 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రములో కంటి వెలుగు డాక్టర్లు డాక్టర్ మనీషా, డాక్టర్ ఝాన్సీ , సూపర్వైజర్లు యాకయ్య, కిష్టయ్య, ఏఎన్ఎం సంతోషి ,విజయలక్ష్మి , సత్యవతి, విజయ, మాధవి, సువర్ణ, వాణి, కళమ్మ, పాములపర్తి రామచంద్రారెడ్డి, ఆలేటి లింగం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణత లేని ప్రమోషన్ల జాతర ఇది

నవతెలంగాణ-సూర్యాపేట

ఏడున్నరేండ్లుగా ఎదురు చూపుల అనంతరం ఇస్తున్న ప్రమోషన్లు సంపూర్ణంగా ఇవ్వలేక పోవడం విద్యాశాఖ వైఫల్యంగానే భావిస్తున్నామని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతా సమానమనే ప్రజాస్వామిక భావన లేకుండా మేమేదో ప్రత్యేకమని కొందరు ఉపాధ్యాయులు, సంఘాలు భావిస్తూ ఉండడం వల్లే కోర్టు కేసులను సాకుగా చూపి పర్యవేక్షణ అధికారుల పోస్టులకు,పండిట్ పోస్టులకు ప్రమోషన్స్ ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం తలచిన కార్యాన్ని ఉపాధ్యా యులే నెరవేరుస్తున్నట్లు ఉందన్నారు.ఇప్పటికైనా సయోధ్యతో చర్చలు జరిపి భేషజాలకు వెళ్లకుండా అన్ని పోస్టులకు ప్రమోషన్స్ జరిగేలా చూసుకోవాలని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ఏ ఆటంకం లేని పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను 10 వేలు ఇదే షెడ్యూల్‌లో ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.317 జీఓ బాధితులకు జీరో సర్వీస్‌తో బదిలీకి అనుమతిస్తూ వారికి పాత స్కూల్ సర్వీసుకు పాయింట్లు కేటాయించాలని పేర్కొన్నారు.బదిలీలు,ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించబడాలంటే ప్రతిఅర్జీని పరిష్కరించిన తర్వాతే అధికారులు ముందుకువెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



కృష్ణాజలాల్లో తెలంగాణ వాటాతో పాటు విభజన హామీల సాధనలో కేసీఆర్ విఫలం

నవతెలంగాణ-సూర్యాపేట

కృష్ణ జలాల్లో తెలంగాణ వాటా తోపాటు తెలంగాణ విభజన హామీల సాధన ముఖ్యమంత్రి కేసీఆర్ విఫలమయ్యారని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ ఆరోపించారు.కృష్ణ జలాల వాటాతో పాటు రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జన సమితి అధినేత కోదండరాం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే దీక్షా వాల్ పోస్టర్‌ను శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.కేసీఆర్ మోసాన్ని దేశవ్యాప్తంగా ఎండగడుతూనే విభజన హామీల సాధన కోసం జనవరి 30న జంతర్‌మంతర్ వద్ద దీక్ష జనవరి 31వ తేదీన బీఆర్ఎస్ 9 ఏండ్ల పాలన, అభివృద్ధి, వాస్తవాలు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్, జిల్లా అధ్యక్షుడు మంద్ర మల్లయ్య, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్, పట్టణ అధ్యక్షుడు బంధన్‌నాయక్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ రఫీ, విద్యార్థి సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌సింగ్, సుమన్‌నాయక్, యాకుబ్‌రెడ్డి, మల్సూర్, గురులింగం, ఖలీల్,మట్టె నగేశ్, వలికి రాజు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు జరపాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జర్నలిస్టులపై జరుగుతున్న వేధింపులు ,దాడుల విషయంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు జరపాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బుర్గుల నాగేందర్ మాదిగ కోరారు. ఫిబ్రవరి 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమ కరపత్రాన్ని శుక్రవారం స్థానికంగా ఆయన విడుదల చేసి మాట్లాడారు.



దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అవినీతి,అక్రమాలు, భూ కబ్జాలపై వార్తలు రాస్తున్న వర్కింగ్ జర్నలిస్టులపై అక్రమార్కుల బెదిరింపులు, దాడులు నిత్యకృత్యమవుతున్నాయన్నారు.జర్నలిస్టులపై దాడులు చేసే వారిని చట్టపరంగా శిక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వల్దాస్ ప్రవీణ్, వస్కులజయరాజ్, రెడ్డిబిక్షం, కనుకు రవి, మామిడి శ్రావణ్‌కుమార్, వడ్డేవెంకయ్య, మామిడి శంకర్, గుడిపూరి ప్రభాకర్, నందిపాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని మాచారం గ్రామానికి చెందిన వీరబోయిన గంగమ్మ కొన్ని రోజులుగా గుండె జబ్బుతో బాధపడుతుండగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో విషయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీ‌ష్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా స్పందించిన మంత్రి గుండె శస్త్రచికిత్స నిమిత్తం రూ.2.50 లక్షలు మంజూరు చేయించారు.ఆ నిధులతో గుండె ఆపరేషన్ చేయించుకున్న గంగమ్మను శుక్రవారం ఎంపీపీ నెమ్మదిభిక్షం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిరెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ భూక్యానాగయ్య, కొండ జానకిరాములు, భూక్యా నరేందర్ పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

- **మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్**

నవతెలంగాణ-సూర్యాపేట

పచ్చని చెట్లు ప్రగతికిమెట్లని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక 25 వ వార్డులో కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశతో కలిసి మొక్కలకు నీరు పోసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.సీఎం కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం ప్రతి శుక్రవారం పట్టణంలోని మొక్కలకు నీరు పోస్తున్నామన్నారు.మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సారథ్యంలో పట్టణం అభివృద్ధిలో ఉరకలు పెడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆకుల లవకుశ, మున్సిపల్ డీఈ సత్యారావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసాద్, వార్డు ఇన్‌చార్జి, మున్సిపల్ ఆఫీసర్ ఇండ్ల మనోజ్, ఎఫ్ఆర్ఓ వసుంధర, వార్డు జవాన్ ఖమ్రుద్దీన్, స్థానిక వార్డు అధ్యక్షులు శ్రీపాద జానకిరాములు, బీఆర్ఎస్ వార్డు నాయకులు పిడమర్తి మధు, బైరువెంకన్న ముదిరాజ్, హైమద్, గోడదాటి సతీష్,చంచల వెంకన్న, గోడదాటి రేణుక, అంగన్‌వాడీ టీచర్లు ఉమా, ఊర్మిళ,ఆర్పీలు విజయవాణి పాల్గొన్నారు.



కంటి వెలుగు ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉందని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన కల్లెంపూడి ద్వారకనాథ్, విజయ లక్ష్మి దంపతులు అన్నారు.శుక్రవారం మునిసిపాలిటి పరిధి లోని కొమరబండ గ్రామం లో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమం లో వారు కంటి పరీక్షలు చేయించు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శ మన్నారు.కంటివెలుగు కార్యక్రమం విజయవంతం చేస్తున్నందుకు స్థానిక కౌన్సిలర్ మామిడి పద్మావతమ్మని బస్తీ దవఖాన డాక్టర్ జ్యోస్నా ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మామిడి రామారావు,ఏఎన్ ఎమ్ నీరజ,వార్డ్ ఇన్చార్జ్ జానిమియా, గ్రామ నాయకులు చలిగంటి నర్సయ్య, సంపెట రామయ్య, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలపరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని కంటివెలుగు ప్రోగ్రాం జిల్లాఅధికారి వెంకటరమణ సందర్శించి వసతులను వివరణ అడిగి తెలుసు కున్నారు.అందించే కళ్లద్దాలను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మనదీప్ మణిరత్నం,సీహెచ్ఓ చరణ్, ఎస్ఓ నర్సయ్య, వేణు,ఓపితోమెట్రిస్టు వేణు, కె.వీరయ్య, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

'కంటివెలుగు'పై విస్తృత ప్రచారం చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం

కంటివెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని ఎంపీడీఓ గ్యామానాయక్ కోరారు.శుక్రవారం ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంనిర్వహించారు.మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని గ్రిడ్ ఏఈ సూచనలు చేశారు.ఈ సమా వేశంలో వైస్ఎంపీపీ శ్రీనివాసరావు, తహసీల్దార్ వాజిద్, ఎంపీటీసీలు, సర్పంచులు,మండలఅధికారులు పాల్గొన్నారు.

తేజమిర్చి కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చింతలపాలెం

తేజ మిర్చి కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాని మహిళా ఉత్పత్తిదారుల కంపెనీ వారు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్‌పీసీ కంపెనీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో చింతలపాలెం, తమ్మారం గ్రామాలలో తేజ మిర్చి (యశశ్విని, తేజస్విని, 2222) కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కురవి నందు గలా ప్లాంట్ లిమిటెడ్ కంపెనీ వారిచే మిర్చి యొక్క తేమశాతం, నాణ్యతా ప్రమాణాల ప్రకారం గ్రేడ్ చేసి, గ్రేడ్ ఆధారంగా ధర నిర్ణయించబడునన్నారు.ప్రభుత్వం వారు ఇచ్చే మద్దతు ధర తగ్గకుండా, మార్కెట్‌రేట్లతో సమానంగా ధర నిర్ణయించి, రైతులకు టోకెన్ల ప్రకారం కొనుగోలు చేసి, కొనుగోలు పత్రం ఇస్తామన్నారు.ఒకసారి రైతుల నుండి కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో చింతలపాలెం ఎఫ్‌పీసీ ద్వారా నగదు జమచేస్తామన్నారు.ఈ విధానంతో రవాణా ఖర్చులు, సమయం, కమీషన్ చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు.కొనుగోలు సమయంలో ఏపీఎం, సీసీ, వీఓఏ, వీఎల్‌పీసీ మేనేజరు పర్యవేక్షణలో ఉంటుందన్నారు.

తెలంగాణలో వెట్టిచాకిరిని వ్యతిరేకిద్దాం

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణలోని దొర పాలనలో కాంట్రాక్టు,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులచే వెట్టిచాకిరి చేస్తున్నారని, ఇది అత్యంత హేయమైన చర్య అని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ అన్నారు.శుక్రవారం నేరేడుచర్లలోని మున్సిపల్ కార్యాలయం ముందు రిసోర్స్‌పర్సన్లను కలిసి మాట్లాడారు.కేవలం 6000 రూపాయల వేతనం ఇచ్చి రిసోర్స్‌పర్సన్స్‌తో వెట్టి చేయించుకుంటున్నారని ఆరోపించారు.కంటివెలుగు మొదలుకొని అన్ని రకాల ప్రభుత్వ పథకాలను వారితో చేయిస్తున్నారని రోజుకు కేవలం రూ.200 ఇస్తుండడం దారుణమన్నారు.ఈ డబ్బులు నిత్యావసరాలు, పిల్లల చదువులు, ఇంటికిరాయిలు, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలకుకూడా సరిపోవన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కొండమీది నర్సింహారావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, నియోజకవర్గ ట్రెజరర్ సయ్యద్‌హుస్సేన్, అమరావరపు రమేష్, పట్టణఅధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి, మండల కన్వీనర్ వాస కర్నాకర్, తెళ్ల నాగార్జున, పోలె వెంకటేశ్వర్లు, బాలు తదితరులు పాల్గొన్నారు.



వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికీ లైసెన్స్ రెన్యువల్ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు వయస్సుతో నిమిత్తం లేకుండా అందరికీ లైసెన్స్ రెన్యువల్ చేయాలని సీఐటీయూ టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో కార్యదర్శి ముక్రంకి వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. మార్కెట్ నుండి ఐడీ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏండ్లుగా మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోయినా, నార్మల్‌గా చనిపోయిన వారికి యజమానుల నుంచి కానీ, ఇటు మార్కెట్ నుంచి కానీ ఇన్సూరెన్స్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రయ్య, లింగ, చెత్త బద్రు, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక విద్యానగర్‌లోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు.ఫిబ్రవరి 8, 9వ తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పార్లమెంట్ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో 7 శాతం ఉన్న అగ్రవర్ణ కులాలలో రెండు శాతానికి మించి పేదలు లేరన్నారు. విద్యా, ఉద్యోగాలలో అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ అదేవిధంగా బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్ కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్, టీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బారీ అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ పటేల్, వర్రే అంజి, సంతోష్, శ్రవణ్‌కుమార్, నాగరాజ్, నవీన్, లక్ష్మణ్, ఉప్పల అశోక్‌యాదవ్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

సెలవుదినంగా ప్రకటించాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫిబ్రవరి 15వ తేదీన జరిగే సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఆర్డీవో కిషోర్‌కుమార్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు, సేవాలాల్ సేన, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 15 వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బర్మవత్ రాజునాయక్, ఉపాధ్యక్షులు నందులాల్, బానోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



బిక్కేరువాగులో ఇసుక తరలింపు సర్వేకు వచ్చిన అధికారులు

- అనుమతులివొద్దని అధికారులను అడ్డుకున్న రైతులు
- ఇసుక ఎంత ఉందన్నది ప్రాథమికంగా సర్వే చేసిన ఆఫీసర్లు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామ బిక్కేరు వాగు నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఇసుక తరలింపు అనుమతుల సర్వే కోసం వచ్చిన అధికారులను శుక్రవారం రైతులు అడ్డుకున్నారు. బిక్కేరు వాగు నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఇసుక తరలింపుకు అనుమతుల కోసం కాంట్రాక్టర్ దరఖాస్తు చేసుకోగా ఇసుక లభ్యతతో పాటు ఇతర అనుమతుల కోసం మైనింగ్ శాఖ, భూగర్భజలవనరులశాఖ, నీటిపారుదలశాఖ,రెవెన్యూశాఖల జిల్లా అధికారులు సర్వే చేయడానికి గ్రామానికి వచ్చారు. బిక్కేరు వాగుపై ఆధారపడి చేతిబోర్లు వేసుకుని తాము వ్యవసాయం చేస్తున్నామని, ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు దెబ్బతిని సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, మా గ్రామం నుంచి ఇసుక తరలించకుండా అనుమతులు ఇవ్వవద్దని ఆ గ్రామ రైతులు అధికారులను అడ్డుకున్నారు. ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ తరలింపుతో భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయని, బిక్కేరు నీటితో రెండు పంటలకు సాగునీరు అందుతుండగా ఇసుక తరలింపుతో పంటలకు నీరందడం లేదన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు



కుమ్మక్కై, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, బిక్కేరు వాగు నుంచి ఇసుక తరలింపుకు అనుమతులిచ్చి రైతుల పొట్టకొట్టవద్దని న్యాయవాది, టీఎస్ యూ వ్యవస్థాపక అధ్యక్షుడు పర్రెపాటి యుగంధర్ డిమాండ్ చేశారు.ప్రాజెక్టుల పేరు చెప్పి ఇక్కడి నుంచి హైదరాబాద్ కు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. రైతులు అధికారులకు విన్నవించుకుని వినతిపత్రం అందజేశారు.మైనింగ్ శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ అనిత, టీఎస్ ఎండీసీ మహిపాల్‌రెడ్డి, భూగర్భ జలవనరులశాఖ హైడ్రోజియాలజిస్ట్ అసిస్టెంట్ స్వాతి, నీటిపారుదలశాఖ డీఈ సత్యనారాయణ, మోత్కూరు తహసీల్దార్ షేక్ అహ్మద్ గ్రామంలోని బిక్కేరు వాగులోకి జేసీబీని తీసుకెళ్లి వాగులో ఇసుక లభ్యత, లోతు, ఎంత మేరకు ఇసుక తరలించవచ్చన్న తదితర అంశాలపై ప్రాథమికంగా సర్వే జరిపారు. సర్వే నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు తెలిపారు.కాగా ఈ విషయమై మైనింగ్ శాఖ ఏడీ వెంకటరమణను వివరణ కోరగా కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఇసుక తరలింపు కోసం నీటిపారుదలశాఖకు దరఖాస్తు చేసుకున్నారని, సదర్శాపురం బిక్కేరు వాగు నుంచి ఎంత మేర ఇసుక తరలించవచ్చు, ఇసుక లభ్యతపై ప్రాథమికంగా సర్వే చేసినట్టు తెలిపారు. సర్వే నివేదిక ఆధారంగా ఇసుక తరలింపుకు అనుమతి ఇవ్వాలా వద్దా అన్నది పరిశీలిస్తామన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన సాయిబాబా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారుని , హైదరాబాదులోని సచివాలయంలో మండల కేంద్రానికి చెందిన దీన శరణ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా ప్రముఖ పాదత్రికేయులు నంది అవార్డు గ్రహీత ఎండి అబ్దుల్ తో కలిసి శుక్రవారం కలిశారు.పూల బొకే అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చూడాలని, నియోజకవర్గాన్ని సందర్శించాలని సీఎస్కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ పరీక్షలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్సిసి, ఇతర విద్యార్థులకు దిన శరణ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సివిల్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐఏఎస్ పట్నాల సుధాకర్, న్యాయవాది.ఎం ఏ రహీంలు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దిన శరణ్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా, ఉపాధ్యా యులు పూల నాగయ్య, దూడల వెంకటేష్ ,ఆలేటి బాలరాజు, కే జ్యోతి, కే సుగుణ, జి సత్యనాగరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మహాప్రదర్శనకు సంఘీభావం తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-భువనగిరి

బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం గ్రామస్తులు శుక్రవారం నిర్వహించిన మహా ప్రదర్శనకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు తమ సంఘీభావాన్ని వ్యక్తపరిచి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు మాట్లాడుతూ గ్రామస్తులకు నష్టపరిహారం అందిస్తూ గ్రామంలోని విద్యార్థులకు పాఠశాల నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు పునరావాస ప్రాంతంలో పాఠశాలతో పాటు గ్రంథాలయం, క్రీడా మైదానం,ఓపెన్ జీమ్ ను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చింతల శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బోధన్‌పోచంపల్లి

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచంపల్లి మండలం పరిధిలో దేశముకు గ్రామ శివారులో చోటుచేసుకుంది శుక్రవారం స్థానిక ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బత్తుల రాజు 35 సంవత్సరాలు తండ్రి ముత్యాలు గురువారం సాయంత్రం కల్లుగీత కోసం వెళ్తున్నాను అని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయి అదే రోజు తండ్రి ఫోను కు ఫోన్ చేసి నాకు చాలా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తట్టుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు తరువాత తన కూతురికి కూడా ఫోన్ చేసి అదే విషయం చెప్పి ఫోన్ స్విచాఫ్ చేశాడు మృతుడు రాత్రి అయినా ఇంటికి రాకపోయేసరికి తన సోదరుడు కుటుంబ సభ్యులుఅన్నివైపులా వెతికి గాలించారు కనిపించకపోవడంతో శుక్రవారం దేశ్ముఖ సర్పంచి ద్వారా గ్రామ శివారులో ఒక చెట్టుకు వేలాడుతూ మృతదేవం కనిపిం చడంతో విషయాన్ని పోలీసులకు తెలిపారు ఎస్ఐ స్థలానికి చేరుకొని మృతదేహంపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బోనగిరి ఏరియా ఆసుపత్రి తరలించారు మృతుని సోదరుడు బత్తుల.జంగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు దీంతో కుటుంబం వీధిలో పడిన పరిస్థితి భార్య పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు మృతుని మొదటి భార్య విద్యుత్ ఘాతంతో చనిపోయింది చనిపోయిన భార్యకు ఒక కూతురు రెండో భార్యకు ఒక కూతురు కొడుకు ఉన్నారు.

ప్రజల దృష్టి మరల్చడానికి కేసీఆర్ కొత్తనాటకం

- మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చడానికే బిఆర్ఎస్ పేరుతో కొత్త నాటకం మొదలు పెట్టాడని బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు .శుక్రవారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్దానాలు మరిచిపోయి అందించాల్సిన రుణమాఫీ ,నిరుద్యోగ భృతి ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,దళిత బంధు వాటికి జవాబు చెప్పలేక జీతాలు చెల్లించలేక దుర్భర స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు .ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టలేని పరిస్థితి దాపురించిందన్నారు.గుట్టలో 300మంది కార్మికుల కుటుంబాలు కొండపైకి ఆటో నడిపి జీవనం సాగిస్తున్నారని ఆలయ అభివృద్ధి వారిని పైకి అనుమతించకపోవడంతో రోడ్డున పడ్డారని వాళ్లకు ప్రత్యామ్నయం కల్పించి సబ్సిడీ లోన్ ఇప్పించి జీవనాధారం కల్పించాలన్నారు. బస్వపురం రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ కింద ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు.ఈ సమావేశంలో బిజెపి



నాయకులు వట్టి పల్లి శ్రీనివాస్ గౌడ్ ,సుదగాని హరిశంకర్ ,పడాల శ్రీనివాస్ ,రచ్చ శ్రీను ,కళ్లెం శ్రీనివాస్ ,శ్యామ్ ,బోమ్మగాని రాజమణి తదితరులు పాల్గొన్నారు.



ముస్లిముల అభివృద్ధికి నిరంతరం కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముస్లింల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు తమ్మరబండపాలెం గ్రామంలో సీడీపీ నిధులు ఐదు లక్షల రూపాయలతో ముస్లిం ఖబరస్థాన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మసీదులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిముల అభివృద్ధికి కట్టుబడి మసీదులకు ఈద్గాలకు, ఖబరస్థాన్‌లకు నిధులు ప్రకటించి ముస్లిముల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వాలు ముస్లిములను కేవలం ఓట్ల కోసమే వాడుకొని వారి అభివృద్ధిని తుంగలో తొక్కిన సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో ముస్లిముల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడుండి కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం ముస్లిం మత పెద్దలు మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం యూత్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిషోర్‌కుమార్, మూడో వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్,టీఆర్ఎస్ మూడో వార్డు అధ్యక్షులు, దేవాలయ కమిటీ చైర్మెన్ కనగాల శ్రీధర్,మూడో వార్డు ఇన్‌చార్జి కోదాటి కృష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు కనగాల రాధాకృష్ణ, మైనార్టీ నాయకులు సదర్ సొందుమియా, బడేమియా, సోందు, జానీ, సలీం,మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ,మున్సిపల్ కౌన్సిలర్లు షేక్‌షఫీ, సాధిక్, మదర్,పద్మజ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,ఈర్ల రోజారమణి,గ్రంథాలయ చైర్మెన్ రహీం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట



సిపిఐఎం పార్టీ నాయకులు బోళ్ళ వెంకటేశం కూతురు, కుమారుల నూతన వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్ల పల్లి బాలరాజు, బోయిని ఆనంద్, సత్యం, కల్లూరి నగేష్, లెనిన్, వెంకట్ రెడ్డి, రాసాల రమేష్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

ఫీజు రీయాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-తుర్కపల్లి

రాష్ట్రంలోని 18 లక్షలకు పైగా విద్యార్థుల స్కాలర్ షిప్పులు, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పాముల ప్రవీణ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఏడుముల ఆంజనేయులు, పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరుపట్టణకేంద్రంలోని రైల్వే గేట్ చౌరస్తా వద్ద బీజేవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సంగుభూపతి పాల్గొన్నారు.

గుండాల : మండలకేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మచ్చ వివాకర్ రెడ్డి ,బీజేవైఎం ఆలేరు కో కన్వీనర్ పింగిళి విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్మేసిన పొగ మంచు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో గత రెండు రోజుల నుండి పొగ మంచు కమ్మేసి రోడ్లన్నీ కనిపించకుండా మంచుతో కలిసి పోయాయి. దట్టమైన పొగ మంచు కారణంగా వాహనదారులకు ఇబ్బందిగా మారింది. సమయం ఉదయం 7:00 అయినప్పటికీ దట్టమైన పొగ మంచుతో రోడ్లన్నీ కనిపించాయి. పొగ మంచు కారణంగా వాహనాల రాకపోకలు



నిలిచిపోయాయి. భోగి సంక్రాంతి కనుమల పండుగల ముందు నుండే చలి సైతం తీవ్రం కావడంతో చలికి ప్రజలు వణికి పోతున్నారు. మరో వారం రోజుల పాటు చలి పొగ మంచు ఉంటుందని వాతావరణ విశ్లేషకులు చెబుతున్నారు. చలి పొగ మంచు మిట్ట పంటలకు మేలు చేస్తుందని స్థానిక రైతులు తెలిపారు.

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

నవతెలంగాణ-మర్రిగూడ

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఈఓ విజయ్‌ప్రసాద్ హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోషకాహారంతోనే పుట్టబోయే బిడ్డలు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా పుడతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, సెక్రటరీ యూసఫ్, అంగన్వాడి టీచర్లు లక్ష్మీ, విమలాదేవి, ఆశ వర్కర్లు, బాలింతలు, గర్భిణి స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

నవతెలంగాణ-దేవరకొండ



తెలంగాణ వ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని దేవరకొండ మున్సిపల్ చైర్మెన్, శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు ఆలంపల్లి నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాలయ నిర్మాణానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. స్థానిక శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరుకి కృషిచేసిన శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమారులకు, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి సిరందాసు కృష్ణయ్య, వర్త్య దేవేందర్, పానుగంటి మల్లయ్య, బెజవాడ నరేందర్, కర్నాటి పురుషోత్తం, ఇమ్మడి భద్రయ్య, దొడ్డి సుధాకర్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, నక్క వెంకటేష్ ,కుంటల విజయ్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'కసిఆర్ చెప్పేవన్నీ అబద్ధాలే

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



కేసిఆర్ చెప్పే మాటలన్నీ అబద్ధాలే అని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముకుందా పురం నిడమానూరు కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ గత ఎనిమిదేండ్ల కాలంగా డబుల్ బెడ్ రూమ్ అని చెప్పి ఎంతమందికి ఎంతమందికి అందించారని ప్రశ్నించారు. నిరుపేదల కల అయిన గుడు అది కలగానే మిగిలిపోయిందనీ ఎద్దేవా చేశారు. రైతూలకూ లక్ష వరకు రునమాపి చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అది చేయకపోవడం తో రైతులు బ్యాంకుల్లో లక్షకు సుమారు డెబ్బై వేల రూపాయల వరకూ వడ్డీలు కడుతున్నారని పేర్కోన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి అనీ పతకం పెట్టి దానికి పంగనామం పెట్టారని ఇప్పుడూ కొత్తగా దళిత బందు పేరుతో దళితులను దగా చేస్తు న్నడని పేర్కోన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు మెరెడ్డీ వేంకట రాహూల్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం, సర్పంచ్ మేరెడ్డి పుష్పలత , ఎంపిటిసి విశ్వనాదుల రాణి , రమేష్, పార్టి సీనియర్ నాయకులు నందికొండ మాట్టారెడ్డీ, శివ, మారయ్యా, నర్సింగ్ విజయ్ కుమార్, అజ్మత్ తదితులున్నారు.

అక్రమంగా పట్టా పాస్ బుక్కులను రద్దు చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి



అక్రమంగా పట్టా కలిగిన రైతుల పాస్ బుక్కు రద్దు చేయాలని పోలేపల్లి రామ్ నగర్ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి కోరారు. అక్రమంగా కొంతమంది రైతులు ఆక్రమించుకున్నారని, తక్షణమే పోలేపల్లి రాంనగర్‌లో గల ప్రభుత్వ భూమి మరల సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు చేకూర్చాలని కాసోజు బ్రహ్మాచారి తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ...చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ రెవెన్యూ శివారులో గల 240 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ అక్రమంగా కొంతమంది రైతులు రాళ్ల రప్పలు కొండలు, గుట్టలు ఉన్న స్థలాలను కబ్జా చేసి, నిజమైన రైతులకు ఇవ్వకుండా అక్రమంగా కొంతమంది రైతులు ఆక్రమించుకున్నారన్నారు. తక్షణమే సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని వారు కోరారు.

బీసీ సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలో బీసీ బాల బాలికల సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ అధికారులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో బీసీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ సైదులుగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభ్యున్నతి వసతిగృహాల ద్వారానే విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్ రజక, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఓరోజు శ్రీనుచారి, యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేకల పవన్ ముదిరాజ్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మేకల శివ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ 20 నెలల కుమారుడు అమన్ పై వేడి నీళ్లు పడి తీవ్ర గాయాలతో హైదరాబాదులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించి చికిత్స నిమిత్తం పది వేల రూపాయలు బాలుని తండ్రికి అందజేశారు.

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-దేవరకొండ

తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మన ఊరు- మన ప్రభుత్వం- మన పథకాలు- కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుబ్బాక తండాలో, మర్రిచెట్టు తండాలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తండాలలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అనంతరం మర్రిచెట్టు తండాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావతు శ్రీనునాయక్, స్థానిక సర్పంచ్ ఇస్లావత్ శాంతి లక్ష్మణ్ నాయక్, దిప్లా, మునుకుంట్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ గౌతమి రామ్ సింగ్, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపీడీవో శర్మ పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ నాగేష్, పంచాయతీరాజ్ ఏఈ శంకర్, బావోజి, వాజిద్ పాషా, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ప్రభుత్వం బీఆర్ఎస్

నవతెలంగాణ-నిడమనూరు



నిరుపేదల ప్రభుత్వంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని పార్వతీ పురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా సంతోషంతొ ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడే ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచేల కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, తహశీల్దార్ హెచ్. ప్రమీల, ఎంపిడిఓ కె. ప్రమోద్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు బైరెడ్డి సత్యానారాయణరెడ్డి, నిడమనూర్ మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మండల ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లు స్థానిక సర్పంచ్ వంకా బ్రహ్మన్న సర్పంచ్ లు జంగిలి రాములు వుర రవి మండల మహిళ నాయకురాలు మండలి సునీత రవి కుమార్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ఆలంపల్లి నరేష్ తదితులున్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా అంగిరేకుల నాగభూషణ్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన అంగిరేకుల నాగభూషణంను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాదులోని జీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో చింతపల్లి మండలం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యకర్తల నిర్ణయం మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నాగభూషణంను ఎన్నికచేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తక్కలపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి నర్సిరెడ్డి చింతపల్లికి చెందిన కసారపు శ్రీనివాస్, కోశాధికారిగా గడియగౌరారం గ్రామానికి చెందిన గునమోని కొండల్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తీదేదు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంగిరేకుల నాగభూషణం మాట్లాడారు. తన ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా రవీందర్‌గౌడ్, జంగిటి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శ్రీరామదాసు వెంకటాచారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా కురుమేటి కృష్ణయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా మూడిగ మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నేనావద్ద సునీతను ఎన్నుకున్నారు.

రామచంద్రనాయక్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల కేంద్రంలోని వీఎస్ గార్డెన్‌లో శుక్రవారం గిరిజన సంక్షేమశాఖ చైర్మెన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ మాతృమూర్తి దశదినకర్మకు స్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, మండల శాసనసభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్రావు, శాసన మండల సభ్యులు ఎంసీ కోటిరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు మానావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, నాగార్జునసాగర్ శాసన సభ్యులు నోముల భగత్ హాజరై రామచంద్రనాయక్ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు శంకర్‌నాయక్, ఎంపీడీవో జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, ఎంపీపీ ముఖ్యమంత్రి పోకల రాజు, కాటేపల్లి వెంకన్న, కాసిం, పగిళ్ల సైదులు, కుక్క మూడు రమేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం బీజేపీ అధ్యక్షునిగా రామాదాసు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నల్లగొండ పార్టీ కార్యాలయంలో నల్గొండ ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సంబంధిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తన పైన నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర బిజెపి అధిష్టానానికి, నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, ఎరగండ్లపల్లి ఉప సర్పంచ్ వనపర్తి యాదయ్య, జమ్ముల వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డీ, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

- మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న

నవతెలంగాణ-చండూరు

బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా గాంధీజీ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని, సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు అని చండూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రెండు రోజులపాటు నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు 204 దేశాల కరెన్సీ నోట్లు, నాణెములు, స్టాంపుల ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మండల విద్యాధికారి గురువారావు, సి.ఐ.అశోక్ రెడ్డి, యస్.ఐ. నవీన్ కుమార్‌లు హాజరై జ్యోతి ప్రజ్వాళన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతను పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ, కొత్త ఆవిష్కరణలు చేసేలా గాంధీ స్కూల్ యాజమాన్యం ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులు చేసిన నమూనాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలో కన్నేకల్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ గంటే కంపు నరేష్‌కు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రత్యేక నిధుల నుంచి శుక్రవారం 50 వేల రూపాయల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే నోముల భగత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల రాజు, సీనియర్ నాయకులు పగిల్ల సైదులు, నిడమనూరు ఎంపీపీ బొల్లం జయమ్మ, ఎంపిడిఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, జిల్లా డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, సర్పంచులు కాటేపల్లి సరిత వెంకన్న, యాదగిరి రెడ్డి, గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు, కాషిం, దిలీప్ కుమార్, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు తవిటి సైదులు, కుక్కమూడి రమేష్, కన్నబోయిన నాగరాజు, డాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మయ్య కుటుంబానికి భరోసా

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మండలం వెలుగుపెల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త పోతేపాక ధర్మయ్య ఇటీవలే గుండెపోటు మరణించారు. ఆయన కుటుంబాన్ని నాగం ఫౌండేషన్ వారు శుక్రవారం కలిసి, ఆదుకుంటావని భరోసానిచ్చారు. ఆ కుటుంభంకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అండగా ఉంటామని నాగం ఫౌండేషన్ చైర్మన్ నాగం వర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోతేపాక లింగస్వామి, భూతు అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.